రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

శంషాబాద్‌లో ప్రశాంతంగా పోలింగ్

శంషాబాద్, మే 13, ప్రభాతవార్త పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సోమవారం చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలోని రాజేంద్రనగర్ అసెంబ్లీ సెయిట్మెంట్ పరిధిలోని శంషాబాద్‌లో పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి. ఒకటి రెండు గ్రామాల్లో ఈవీఎంలు మొరాయించడం మీద ఎలాంటి సంఘటనలు జరగలేదు. ఉదయం 7గంటల నుంచి పోలింగ్ ప్రారంభమైనప్పటికీ సాయంత్రం వరకు పోలింగ్ మందకోడిగా సాగింది. పెద్దతూప్రా గ్రామంలో మండల బిజెపి అధ్యక్షుడు చిటికెల వెంకటయ్య ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలం లోని అన్ని గ్రామాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఆంజనేయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేశారు. పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎంలు భద్రపరిచిన బాక్సులను తరలించారు.

తల్లి చనిపోయినా కర్తవ్యం మరవని ఓటరు

ఓటు హక్కును వినియోగించుకున్న మాసప్ప

తాండూరు, మే 13, ప్రభాతవార్త : తల్లి చనిపోయినా ఓ వ్యక్తి తన కర్తవ్యాన్ని మరవలేడు. తల్లి చని పోయినా తన కర్తవ్యాన్ని మరవకుండా ఓటు హక్కును వినియోగించుకొని అందరికి స్ఫూర్తిని చ్చాడు..ఈ సంఘటన వికారాబాద్ జిల్లా తాండూరులో చోటు చేసుకుంది. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా తాం దూరు పట్టణంలోని సాయిపూర్‌కు చెందిన మాసప్ప తనతల్లి చనిపోయిన తన ఓటు హక్కును వినియోగిం చుకున్నారు.

ఉమ్మడి జిల్లాలో పోలింగ్ ప్రశాంతం

శామీర్‌పేట మండలంలో 68..54శాతం
ఎంసిపల్లి మండలంలో 80.87శాతం
తూంకుంట మున్సిపాల్టీలో 59.58శాతం పోలింగ్
చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో 53.15 శాంతం పోలింగ్
శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అత్యల్పంగా 41.70 శాతం
ఘట్‌కేసర్ మున్సిపల్‌లో 58.12 శాతం పోలింగ్ నమోదు

పోలింగ్ కేంద్రాల వద్ద ఓటు వేసేందుకు క్యూలో నిలబడ్డ ఓటర్లు

శామీర్‌పేట, మే 13, ప్రభాతవార్త శామీర్‌పేట ఉమ్మడి మండలంలో సోమవారం మల్కాజ్‌గిరి లోకసభ స్థానంకు (ఎంపి) ఎన్నికలు (పోలింగ్) ప్రశాంతంగ జరిగింది. శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన 81పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. శామీర్‌పేట మండలంలో 68.54 శాతం, మూడుచింతలపల్లి మండలంలో 80.87శాతం, తూంకుంట మున్సిపాల్టీలో 59.58శాతం పోలింగ్ జరిగింది. ఆయా ప్రాంతాల పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ జరిగింది. ఉదయం, సాయంత్రం సమయంలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరా లైన్‌లో ఉండి ఓటు హక్కును వినియోగించుకున్నారు. శామీర్‌పేట మండలంలో, మూడుచింతలపల్లి మండలంలో, తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో మొత్తం ఏర్పాటు చేసిన 81పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగ జరిగింది. అయితే తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని ఉప్పరిపల్లి గ్రామంలో 137పోలింగ్ కేంద్రంను మోడల్ పోలింగ్ కేంద్రంగ ఏర్పాటు చేశారు. ఓటర్లు ఉత్సాహంగ పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలియాబాద్ గ్రామంలో మహిళా పోలింగ్ కేంద్రంను మహిళా సిబ్బందితో ఏర్పాటు చేయటం ఓటర్లు ఉత్సాహంగ విచ్చేసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని అంతాయిపల్లి ప్రాథమిక పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో మల్కాజ్‌గిరి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎంసి పల్లి మండలంలో పలు పోలింగ్ కేంద్రాలను మేడ్చల్ జోన్ డిసిపి నిఖిత పంత్ సందర్శించి పరిశీలించారు. శామీర్‌పేట, మజీద్‌పూర్, మురహరిపల్లి, లాల్‌గడిమలక్‌పేట్ గ్రామాల పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల సాదారణ పరిశీలకురాలు ప్రియాంక శుక్లా సందర్శించి పరిశీలించారు. అదే విధంగ శామీర్‌పేట పోలింగ్ కేంద్రాన్ని మల్కాజ్‌గిరి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ విచ్చేసి సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు బిజెపిని ఆదరించారని, ఆదరిస్తున్నారని మెజార్టీతో గెలుస్తున్నామన్న ధీమాను వ్యక్తం చేశారు. బొమ్మరాసిపేట్ పోలింగ్ కేంద్రంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల్లో నక్క ప్రభాకర్‌గౌడ్ పర్యటించి పోలింగ్ కేంద్రాల వద్ద ఓటింగ్ సరళిని ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పి.సునీతామహేందర్‌రెడ్డి విజయం సాధిస్తున్నారని ధీమాను వ్యక్తం చేశారు. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, డిసిసి అధ్యక్షులు ఎస్. హరివర్ధన్‌రెడ్డిలు పర్యటించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. డిసిఎంఎస్ వైస్‌చైర్మన్,జిల్లా బిఆర్‌ఎస్ నాయకులు ఆర్.మధుకర్‌రెడ్డి నాగిశెట్టిపల్లి గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకుని ఆ తరువాత వివిధ గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను బిఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కోసం ఆయన పర్యటించి పోలింగ్ సరళిని పరిశీలించారు. తూంకుంట మున్సిపాల్టీగ ఉన్నప్పటికీ గ్రామాలు గ్రామీణ ప్రాంతంగానే ఉందని, శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాలు గ్రామీణ ప్రాంతాలు కావటంతో పోలింగ్ శాతం అత్యధికంగానే జరిగినట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు. శామీర్‌పేట ఉమ్మడి మండలంలో ఎన్నికలు ప్రశాంతంగ జరగటానికి సుమారు 200మంది పోలీసులతో బందోబస్తును ఏర్పాటు చేసినట్లు శామీర్‌పేట సిఐ శ్రీనాథ్ పేర్కొన్నారు. మల్కాజ్‌గిరి ఎంపి ఎన్నికలు ప్రశాంతంగ జరిగాయి.

చేవెళ్ల నియోజకవర్గంలో 68.23 శాతం

చేవెళ్ల మే, 13, ప్రభాతవార్త చేవెళ్ళ పార్లమెంట్ ఎన్నికలు సోమవారం చేవెళ్ళ నియోజకవర్గంలో ప్రశాంతంగా జరిగాయి. చేవెళ్ల నియోజకవర్గంలో 298 పోలింగ్ స్టేషన్‌లో ఎన్నికలు ఉదయం నుండి సాయంత్రం వరకు ఏలాంటి అవాంచనీయ సంఘటను జరుగకుండా ప్రశాంతంగా కోనసాగాయి. చేవెళ్ల నియోజకవర్గంలో 68.23, మహేశ్వరం నియోజకవర్గంలో 49.77, రాజేంద్రనగర్ నియోజకవర్గంలో 50.54,శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 41.70, పరిగి నియోకవర్గంలో 62.59, వికారాబాద్ నియోజకవర్గంలో 66.66, తాండూరు నియోకవర్గంలో 63.00 శాతం పోలింగ్ జరిగింది. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో మొత్తం 53.15 శాతం పోలింగ్ జరిగింది. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరిగిన పోలింగ్‌లో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాల్లో క్యూ కట్టారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటలు జరుగకుండా పోలంగ్ ప్రశాంతంగా జరిగింది.చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో హోరా హోరా హోరిగా ఎన్నికలు జరిగాయి. కాంగ్రేస్,బిజెపి అభ్యర్థుల మద్యనే పోటీ నెలకొంది. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో పోటా పోటీగా పోలింగ్ జరిగింది. చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి చేవెళ్ల మండలం గొల్లపల్లి పోలింగ్ కేంద్రంలో కుటుంబ సభ్యులతో ఓటు హక్కును వినియోగించకున్నారు. కాంగ్రేస్ అభ్యర్థి గడ్డం రంజీత్‌రెడ్డి మొయినాబాద్ మండలం ఎన్కేపల్లిలోని పోలింగ్ స్టేషన్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి తన కుటుంబ సభ్యులతో స్వంత గ్రామమైన చేవెళ్ల మండలం కౌకుంట్ల గ్రామంలోని పోలింగ్ స్టేషన్‌లో ఓటును వేశారు.

చేవెళ్ల పార్లమెంట్‌లో 63శాతం పోలింగ్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, మే 13 ప్రభాత వార్త : రంగారెడ్డి జిల్లా పరిధిలోని ఐదు సెగ్మెంట్లలలో చేవెళ్ల, మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్, భోనగిరి, మల్కాజిగిరిలలో పార్లమెంట్ ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. సోమవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మల్కాజిగిరి పరిధిలోని ఎల్బినగర్ నియోజకవర్గంలో, భోనగిరి నియోజకవర్గంలోని ఇబ్రహింపట్నం నియోజకవర్గం, నాగర్‌కర్నూల్ పరిధిలోని కల్వకుర్తి,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మహబూబ్‌నగర్ పరిధిలోని షాద్‌నగర్ నియోజకవర్గాలలో, చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని మహేశ్వరం, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి,వికారాబాద్, తాండూర్, పరిగి నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగింది. ప్రతి నియో జకవర్గాలలో వాతావరణం చల్లబడడంతో ఓటర్ల ప్రశాంతంగా ఓట్లు వేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలు బారీగా క్యూలో నిల్చుని ఓట్లు వేశారు. మొత్తం 63 శాతం ఓట్లు మాత్రమే పోలింగ్ జరిగిందని అధికారుల వెల్లడిం చారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీస్ బందోబస్తు మధ్య ఎన్నికలు జరిగాయి. కాగా పోలింగ్ కేంద్రాల వద్ద పక్కగా పోలీస్ అధికారులు 144 సెక్షన్ అమలు చేశారు. అయిన చిన్న చిన్న తేలికపాటి సంఘటనలు చోటుచేసుకుని అవి పెద్దవిగా కాలేవు. అదేవిధంగా రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం పర్వేద గ్రామంలో పోలీసులు 144 సెక్షన్ ఉండడం వల్ల గుంపులు,గుంపులుగా ఉన్నందునా వృద్దులపై చేయి చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ స్తులు కొంతమేర పోలీసులు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం గ్రామస్తులు నచ్చచెప్పడంతో శాంతించారు. కొన్ని ప్రాంతాల్లో ఈవిఎంలు మొరాయించాయి. ఎన్నికల టెక్నికల్ టీం సభ్యులు సదరు క్యాంపులకు వెళ్లి మరమ్మత్తులు నిర్వహించి పోలింగ్‌లు సజావుగా జరిగేలా చూశారు. పోలింగ్ కేంద్రాలను రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ కె.శశాంక సందర్శించారు. పోలింగ్ సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని సదుపాలు కల్పించారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలింగ్ కేంద్రాల వద్ద బారీ టెంట్లు, వాటర్, వైద్య సిబ్బంది ఏర్పాటు చేశారు.

ఘట్‌కేసర్ మున్సిపల్‌లో 58.12 శాతం, మండలంలో 57.84 శాతం

ఘట్‌కేసర్, మే 13, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలంలో సోమవారం లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. మేడ్చల్ నియోజకవర్గంలో 54.62 శాతం పోలింగ్ నమోదు కాగా ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో 58.12 శాతం, ఘట్‌కేసర్ రూరల్ మండలంలో 57.84 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. ఘట్‌కేసర్ మండలంలోని 11 గ్రామ పంచాయతీలు ఉండగా 37 పోలింగ్ బూత్‌లలో మొత్తం 41,956 మంది ఓటర్లు ఉండగా వీరిలో పురుషులు 21,203 మంది, మహిళలు 20,749 మంది మరో నలుగురు థర్డ్‌జెండర్లు ఉన్నారు. 24,268 మంది ఓటర్లు (57.84 శాతం)తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఘట్‌కేసర్ పురపాలక సంఘం పరిధిలోని 18 వార్డులలో 33 పోలింగ్‌బూత్‌లకు గాను మొత్తం 29,845 మంది ఓటర్లు ఉండగా వీరిలో 15,016 మంది పురుషులు, 14,828 మంది మహిళలు, మరొక థర్డ్‌జెండర్లు ఉన్నారు. వీరిలో 17,348 మంది (58.12శాతం) ఓటు వేశారు. వీరిలో 8,959 మంది పురుషులు, 8,389 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎదులాబాద్‌లోని పోలింగ్ కేంద్రాన్ని రాచకొండ సీపీ తరుణ్‌జోషి, డీసీపీ, ఏసీపీలతో కలిసి సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఘట్‌కేసర్ రూరల్ మండలంలో తహశీల్దార్ రజిని ఎన్నికల నిర్వహణ బాధ్యతలు నిర్వహించగా ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో కమీషనర్ సాబేర్‌ఆలీ ఎన్నికలు నిర్వహించగా సెక్టోరియల్ అధికారులు పోలింగ్ నిర్వహణ, పోలైన ఓట్లను నమోదు చేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని 284 బూత్‌లో మాక్‌పోలింగ్ అనంతరం ఈవీఎం మొరాయించడంతో అధికారులు గంట ఆలస్యంగా మరొకటి ఏర్పాటు చేసి పోలింగ్ జరిపారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో అత్యధికంగా ఎన్ఎఫ్‌సీనగర్ కేంద్రీయ విద్యాలయ బూత్ 320లో 72.28 శాతం ఓటింగ్ జరుగగా అత్యల్పంగా ఘట్‌కేసర్ జడ్పీబాలికల ఉన్నత పాఠశాలలోని 298 పీఎస్‌లో 47.28 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. అధికారులు ఓటర్ స్లిప్‌లు తమకు పంపిణీ చేయలేదని పలువురు ఓటరుల నిరసన వ్యక్తం చేయగా సిబ్బంది సహాయ కేంద్రాలలో చిట్టీలను అందజేశారు. ఎన్ఎఫ్‌సీనగర్ పోలింగ్ బూత్ 320లో బొక్కో నిగూడకు చెందిన వృద్దురాలు బొక్క శివమ్మ (103) తన ఓటు హక్కును వినియోగించుకొని ఆదర్శంగా నిలిచారు.

కౌకుంట్ల గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ మంత్రి సబితారెడ్డి కుటుంబసభ్యులు

లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఒక ఏసీపీ పర్యవేక్షణలో ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, ఎఎస్ఐలు, పీసీలతో పాటు 4 కేంద్ర బలగాలతో పోలింగ్ కేంద్రాల వద్ద ఎస్ఐలు రామునాయక్, అశోక్, శ్రీకాంత్, శేఖర్‌లు బందోబస్తు కల్పించారు. మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, బీఆర్ఎస్ నేత చామకూర భద్రారెడ్డి, ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, జిల్లా బిజెపి ప్రధానకార్యదర్శి విజయ్‌కుమార్, మున్సిపల్ అధ్యక్షులు హనుమాన్‌లు పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిని తెలుసుకున్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ బాలాజీనగర్ హరిజనవాడ పాఠశాలలోని పోలింగ్‌కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీవీ ప్యాట్లు పోలింగ్ ఎజెంట్ల సమక్షంలో సీల్ చేసి బస్సులో అధికారులు, పోలీసు బందోబస్తు మధ్య మేడ్చల్ కలెక్టరేట్‌కు తరలించారు.

తాండూరులో ప్రశాంతంగా పోలింగ్

తాండూరు, మే 13, ప్రభాతవార్త : తాండూరు నియోజకవర్గంలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. తాండూరు నియోజకవర్గంలో మొత్తం 26 రూట్లలో 277 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ కొనసాగింది. ఉదయం నుంచే పలు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. ఉదయం కాస్త ఊపందుకున్న పోలింగ్ మధ్యాహ్నం మందకోడిగా సాగి సాయంత్రాని మళ్లీ పెరిగింది. సాయంత్రం 6గంటల లోపు పోలింగ్ కేంద్రా లలోకి చేరుకున్న ఓటర్లకు అవకాశం కల్పించడంతో కొన్ని కేంద్రాల వద్ద కొంత ఆలస్యంగా ముగిసింది. మరోవైపు యువత ఉత్సాహంగా ఓటు హక్కును వినియోగిం చుకు నేందకు ముందకు వచ్చారు. పలువురు రాజకీయ ప్రము ఖులు, వ్యాపారులు తదితరులు భారీగా తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. వృద్దులకు, వికలాం గులకు వారి వారి కుటుంబసభ్యులు పోలింగ్ కేంద్రాలకు తీసుకువచ్చి ఓటు వేయించారు. మరోవైపు మాజీ మంత్రి, ఎమ్మెల్యే మహేందర్‌రెడ్డి తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే మనోమార్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పట్టణంలోని సాయిపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిదంగా మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి బషీరాబాద్ మండలంలోని ఇందర్‌చెడ్ గ్రామంలో కుటుంబసభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి తాండూరులోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ సరళిపై ఆరాతీశారు. అదేవిదంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు అధికారులు గట్టి బందోబస్తును నిర్వహించారు. పలు సమస్యాత్మక కేంద్రాల వద్ద ప్రత్యేక బలగాలను ఏర్పాటు చేశారు. తాండూరు డిఎస్పి బాల కృష్ణారెడ్డి ఆద్వర్యంలో పట్టణ, రూరల్ సిఐలు పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించారు. మొత్తం మీద పోలింగ్ తాండూరులో ప్రశాంతంగా ముగిసింది.

గోల్లపల్లి గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్న బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి కుటుంబ సభ్యులు

కుటుంబసభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరులో ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్సీ

ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఎన్నికల కేంద్రంలో సిబ్బందితో మాట్లాడుతున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీపీ తరుణ్‌జోషి

ఓటు వేసిన పావని జంగయ్యయాదవ్

సతీమణి గీతతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న జాతీయ ఓబీసీ కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి

బొమ్మరాసిపేట్‌లోని పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్న రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, కుటుంబసభ్యులు

శామీర్‌పేటలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించిన బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్

ఎన్కేపల్లిలో ఓటు హక్కును వినియోగంచుకున్న కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజీత్‌రెడ్డి కుటుంబసభ్యులు

మర్పల్లిలో ఓటువేసి ఓటుహక్కును వినియోగించుకుంటున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

వికారాబాద్‌లో ప్రశాంతంగా పోలింగ్

66.86 శాతం పోలింగ్ నమోదు

వికారాబాద్,మే 13, ప్రభాతవార్త: వికారాబాద్ నియోజకవర్గంలో చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా జరిగింది. పోలింగ్ ను పురస్కరించుకుని ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ను సంబంధిత అధికారులు నిర్వహించారు. ఓటర్లు సైతం ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యూ లైన్లో

ఓటు వినియోగించుకున్న కలెక్టర్ నారాయణరెడ్డి దంపతులు

వేచి ఉండి వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకున్నారు. ఎన్నికల్లో

ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే ఆనంద్ దంపతులు

భాగంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మర్పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో ఓటు వేసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి సంగం లక్ష్మీబాయి పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు వేసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి సైతం ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ దంపతులు ఓటు వేసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ, భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు జన్మ హక్కు అని, ప్రలోభాలకు పాల్పడకుండా నిజాయితీగా ఓటు వేసి మంచి నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. వేసే ప్రతి ఓటు భావి తరాల భవిష్యత్తును మార్చేలా ఉండాలన్నారు.

వీర్లపల్లిలో ఓటుహక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ,మే 13, ప్రభాతవార్త దేశం సుభిక్షంగా ఉండాలన్న సమ సమాజ స్థాపన జరగాలన్న ఈ దేశానికి రాహుల్‌గాంధీ ప్రధాని కావా లని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టంచేశారు. సోమవారం నందిగామ మండలం వీర్లపల్లి గ్రామంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఓటు వేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదోళ్ల గరీబోళ్ల పార్టీ కాంగ్రెస్ అని దనవంతుల పార్టీ బిజెపి అన్నారు. మా కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డి గెలువబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. దేశాన్ని విచ్ఛిన్నకర శక్తుల చేతిలో పెట్టేందుకు బజెపి సర్కార్ కుట్రలు చేస్తున్నారని దేశ వనరులను ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు దార దత్తం చేసేందుకు నిర్ణయించుకుందన్నారు. తెలంగాణ ప్రజలు గడిల పాలన నుంచి విముక్తి పొందాలని ప్రజాపా లన మొదలైందని అన్నారు. ఎమ్మెల్యే వెంట ఎస్ నవాజిరెడ్డి మహబూబ్ సి నర్సింలు ఎండి అన్వర్ ఎస్ వెంకట్‌రెడ్డిరాఘవేం దర్‌గౌ డ్ శ్రీహరిగౌడ్ సీతారాం సరేష్‌గౌడ్ హైమద్ మల్లేష్ సత్యనారాయణ గౌడ్ ప్రతాప్ రాజు మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

ఓటు వేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్న తెలంగాణ చలనచిత్ర వాణిజ్య మండలి కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కల పాండురంగరావు

ఓటు హక్కు భారం కాదు.. ఒక బాధ్యత

గొట్టిముక్కల పాండురంగారావు

వివేకానందనగర్ కాలనీ, మే 13, ప్రభాతవార్త : రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కు భారం కాదని, అది ఒక బాధ్యత అని ప్రతీ ఒక్కరు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని, మెరుగైన సమాజం కోసం పాటుపడాలని కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్న తెలంగాణ చలనచిత్ర వాణిజ్య మండలి కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కల పాండు రంగరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఓటు వేసినట్లు చూపిస్తున్న మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు

ఓటు వేసిన మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు

తార్నాక.. తార్నాకలోని తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్లో మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్ రావు ఓటు వేశారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకొని దేశ భవిష్యత్తుకు పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. తమ ఓటు హక్కును యువత వినియోగించుకొని స్ఫూర్తిదాయకంగా నిలువాలని సూచించారు.

ఓటు వేసినట్లు చూపిస్తున్న మాజీ నగర మేయర్ బండ కార్తికచంద్రారెడ్డి దంపతులు

ఓటు వేసిన మాజీ మేయర్ కార్తీకరెడ్డి

ఓటు వజ్రాయుధం లాంటిదని మాజీ మేయర్ బండ కార్తిక రెడ్డి పేర్కొన్నారు. తార్నాక నాగార్జుననగర్ కమ్యూనిటీ హాల్లో నగర మాజీ మేయర్, బీజేపీ రాష్ట్ర నాయకురాలు బండకార్తిక చంద్రారెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరు ఓటు వేసి దేశ భవిష్యత్‌కు పాటుపడాలని కోరారు.

ఓటు వేసినట్లు చూపిస్తున్న ఒయూ రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మినారాయణ దంపతులు

ఓటు వేసిన ఒ.యూ రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మినారాయణ

ఓటు అనేది ప్రతి ఒక్కరి భాధ్యత అని ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మినారాయణ పేర్కొన్నారు. ఒ.యూ దూర విధ్యాకేంద్రం సెంటర్‌లో ఆయన సతీమణితో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు వేసి తమ భాధ్యతను నెరవేర్చుకోవాలని సూచించారు. చదువుకునే యువత ఓటు వేసి ఓటింగ్ శాతాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు.

పాతబస్తీలో ప్రశాంతంగా పోలింగ్

చార్మినార్,మే 13 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీలో ప్రశాతంగా ఎన్నికల పోలింగ్ జరిగింది.ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు.చార్మినార్, మలక్‌పేట్,చాంద్రాయణగుట్ట,బహదూర్‌పుర,కార్వాన్,గోషా మహల్,యాకుత్‌పుర అసెంబ్లీ నియోజకవర్గాలలో సోమవారం పోలింగ్ మంద కోడిగా జరిగింది.మధ్యాహ్నం తర్వాత ప్రజలు ఓటు వేయటానికి తరలి వచ్చారు. 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవ ర్గంలో 44.84 శాతం పోలింగ్ నమోదైంది.కాగా సోమవారం సాయంత్రం ఐదు గంటలు వరకు మాత్రం 39.17 శాతం పోలింగ్ నమోదైంది. సార్వత్రిక ఎన్నికలు సందర్భంగా హైదరాబాద్ పాతబస్తీ దక్షిణ మండలంలో 1500 మంది పోలీస్ అధికారులు, పోలీసులు బందోబస్తులో పాల్గొన్నారు.

పాతబస్తీ బీబీబజార్ చౌరస్తాలో స్వల్ప ఉద్రిక్తత

హైదరాబాద్ పాతబస్తీ మీర్‌చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం మధ్యాహ్నం హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్ధి మాధవి లత,యాకుత్‌పుర నియోజకవర్గం ఎంఐఎం యూత్ ఇంఛార్జి యాసర్ అరాఫత్‌లు ఎదురెదురు కావటంతో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది.బీబీ బజార్‌లోని ఓ పోలింగ్ కేంద్రాన్ని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎంఐఎం అభ్యర్ధి అసదుద్దీన్ ఒవైసీ పరిశీలించిన అనంతరం మొగల్‌పుర వెళ్లారు.అదే సమయంలో భవానీనగర్ నుంచి హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్ధి మాధవి లత మొగల్‌పుర వైపు వెళ్తున్నారు.కాగా యాకుత్‌పుర నియోజక వర్గం ఎంఐఎం యూత్ ఇంఛార్జి యాసర్ అరాఫత్, మాధవి లత బీబీబజర్ చౌరస్తా వద్ద ఎదురు పడ్డారు.

ఓటు వేశారు

గోల్కాకలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

గోల్కాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ తన కుటుంబ సభ్యులతో ఓటు హక్కు వినియోగించుకున్న దృశ్యం

రెడ్డి కాలేజీలోని బూత్‌లో ఓటు హక్కు వినియోగించుకుంటున్న జిహెచ్ఎంసి మాజీ ప్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు

ఓటు హక్కును వినియోగించుకున్న మేయర్ కోలన్ నీలాగోపాల్‌రెడ్డి, కోలన్ గోపాల్‌రెడ్డి

నల్లకుంటలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న పిసిసి కార్యదర్శి లక్పతి యాదగిరిగౌడ్, ఎ.జ్యోతియాదగిరిగౌడ్‌లు

అంబర్ పేటలో ఓటు హక్కు వినియోగించుకున్న బిఆర్ఎస్ అంబర్‌పేట ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్‌రెడ్డి

హైదరాబాద్.. అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తన కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం గోల్కాక డివిజన్ తులసినగర్‌కాలనీలోని సెయింట్ పాల్ స్కూల్‌లో వారు ఓటు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. లోక్‌సభ ఎన్నికలను పురస్కరించుకొని పిసిసి కార్యదర్శి లక్పతి యాదగిరిగౌడ్, నల్లకుంట డివిజన్ కంటెస్టెంట్ కాంగ్రెస్ అభ్యర్థి ఎ.జ్యోతి యాదగిరిగౌడ్‌లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం నల్లకుంటలో ఓటు వినియోగించుకొని మాట్లాడారు. అనం తరం వారు పలు ప్రాంతా ల్లో పర్యటించి ఓటింగ్ సరళిని సమీక్షించారు. జిహె చ్ఎంసి మాజీ ప్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు ఓటు హక్కు వినియోగిం చుకున్నారు. సోమవారం కాచిగూడ డివిజన్, రెడ్డి కాలేజీలో ఆయన ఓటు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. గోల్కాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ ఓటు హక్కును వినియోగించు కున్నారు. బిఆర్ఎస్ అంబర్‌పేట నియోజకవర్గం ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్‌రెడ్డి ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ఓటు హక్కును వినియోగించుకున్న మేయర్ దంపతులు

నిజాంపేట్.. పోలింగ్ కేంద్రానికి మేయర్ కోలన్ నీలా గోపాల్‌రెడ్డి దంపతులు వెళ్లి ఓటు వేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడు తూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, అది మన అందరి బాధ్యత అని, ఆలస్యం చేయకుండా ప్రతీ ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేయాలని, అదేవిధంగా ఓటుహక్కు ఉన్న వేరేవాళ్లతో కూడా ఓటు వేయించాలని తెలిపారు.

ఓటు హక్కును వినియోగించుకున్న కార్మిక నాయకులు చింతల నాగరాజు

జీడిమెట్ల.. పార్లమెంట్ ఎన్నికలు సందర్భంగా రాష్ట్ర కార్మిక నాయకులు చింతల నాగరాజు చింతల్లోని అక్షర స్కూల్లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని పారిశ్రామిక వాడలో కంపెనీలన్నీ సెలవులు కూడా ప్రకటించడం జరిగిందని, కార్మికులు అందరూ, కుత్బు ల్లాపూర్ ప్రజలు అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు మంచి చేసే నాయకున్ని ఓటు అనే ఆయుధం ద్వారా ఎంచుకోవాలని నాగరాజు విజ్ఞప్తి చేశారు.

అందరూ ఓటు వేసి ప్రజాస్వామ్యంలో భాగం కావాలి : జోత్స్న శివారెడ్డి

కొంపల్లి.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి మున్సిపల్ పరిధి లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జ్యోత్స్న శివారెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొంపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఆమె ఓటు వేశారు. ఓటు అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని దానిని ప్రతి ఒక్కరూ వినియో గించుకొని ప్రజాస్వామ్యంలో భాగం కావాలని ఆమె కోరారు.

అల్వాల్‌లో ఓటు వేసిన ప్రముఖులు

అల్వాల్.. అల్వాల్ ప్రాంతంలో పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మైనంపల్లి హనుమంతరావు కుటుంబ సమేతంగా ఓటు వేశారు. అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి భర్త చింతల శ్రీనివాస్ రెడ్డితో కలిసి అల్వాల్ గౌతమ్ పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. వెంకటాపురం కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్ వెంకటాపురంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ఉదయం మందకొడిగా ప్రారంభమైనా పది గంటలు తరువాత నుంచి ఓటర్లు కేంద్రాలు వద్ద బారులు తీరారు. ఒంటి గంట వరకు ఓటర్లుతో పోలింగ్ కేంద్రాలు వద్ద రద్దీ కనిపించింది. మద్యాహ్నం రెండు గంటలు తరువాత పోలింగ్ కేంద్రాలు వెలవెల బోయాయి. కాలనీ వాసులు పెద్దగా పోలింగ్ పట్ల ఆసక్తి కనపరచలేదు.

ఓటు హక్కును వినియోగించుకున్న వేలాది మంది ఓటర్లు

సైఫాబాద్.. లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా సికింద్రాబాద్ నియోజకవర్గంలో సోమవారం బషీర్‌బాగ్, సైఫాబాద్, లిబర్టి, హైదర్‌గూడ, హిమాయత్ నగర్ తదితర ప్రాంతాల్లోని వేలాది మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలీసుల బందోబస్తుల నడుమ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఉద యం కాస్తంత మందకోడిగా పోలింగ్ ప్రారంభమైనప్పటికి మధ్యాహ్నం వరకు పోలింగ్ పుంజుకుంది. మిట్ట మధ్యాహ్నం ఎండ తీవ్రంగా ఉండటంతో సాయంత్రం పోలింగ్ పలచగా కొనసాగింది. సాయంత్రం 3 నుంచి 6 గంటల వరకు పోలింగ్ బాగా జరిగింది. ఒక వైపు ఎన్నికల సిబ్బంది ఓట్లు తనిఖీతో విధులు నిర్వహించడం, మరొక వైపు పోలీసులు గట్టిగా బందోబస్తుతో చేపట్టడంతో పోలింగ్‌కు ఏలాంటి అటంకం లేకుండా కొనసాగింది. పోలింగ్‌లో యువత మొదలుకొని పురుషులు, మహిళలు, వృద్ధులు, వికలాంగులు పాల్గొన్నారు. యువతీయువకులు చాలా ఉత్సహంతో ఓటింగ్‌లో పాల్గొన్నారు.

నాంపల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్న నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్

ఓటుహక్కును వినియోగించుకుని చూపిస్తున్న బిజెపి గన్ ఫౌండ్రి డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాష్ బిస్వా

ఓటుహక్కును వినియోగించుకుని చూపిస్తున్న భజరంగ్‌సేనా ప్రతినిధులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త

గౌలిగూడలో ఓటుహక్కును వినియోగించుకుని చూపిస్తున్న కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్ కుటుంబ సభ్యులు

సతీమణితో కలిసి ఓటు వేసిన మైనంపల్లి

కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

బాలంరాయిలో ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్న కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్

సెయింట్ పీటర్ స్కూల్‌లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్న మేడ్చెల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

సిరా వేలిని చూపుతున్న కేశబోయిన శ్రీధర్

భారీ పోలీసు బందోబస్తు

బేగంబజార్.. గోషామహల్ నియోజకవర్గంలో ఎన్నికలు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తు మధ్య ప్రశాంతంగా జరిగింది.సోమవారం గోషామహల్ నియోజకవర్గం లోని బిజెపి,బిఆర్ ఎస్,మజ్లీస్ పార్టీలతోపాటు స్వతంత్రఅభ్యర్ధికి చెందిన నాయకులు,కార్యకర్తలను తమ ఏజెంట్లను నియమించుకున్నారు.కాంగ్రెస్‌కు ఏజెంట్లు నియమించుకోలేదని తెలిసింది.బిజెపి, బిఆర్ఎస్,మజ్లీస్ నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ బూత్‌ల వద్ద భారీపోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.ప్రజలు కూడా ఉదయంనుంచే తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్‌బూత్‌ల వద్దకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.పోలింగ్ బూత్‌లకు రెండువందలమీటర్ల దూరంగా ఆయాపార్టీలకు చెందిన టేబుల్‌లను వేసుకుని ఓటర్‌స్లీప్‌లు రాని వారికి స్లీప్‌లను ఇవ్వడం కనిపించింది.నియోజకవర్గంలోని బేగంబజార్,దూల్ పేట్, గోషామహల్, సుల్తాన్‌బజార్,దత్తాత్రేయనగర్, గన్‌ఫౌండ్రి, జాంబాగ్ డివిజన్‌లలోనివివిధ పార్టీలకు చెందిన నాయకులు తమ పార్టీలకు ఓట్లు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేయడం కనిపించింది.

కుటుంబసమేతంగా ఓటుహక్కును వినియోగించుకుని చూపిస్తున్న బిఆర్ఎస్ హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్ధి గడ్డంశ్రీనివాస్‌యాదవ్

ఓట్లు గల్లంతైన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

షేక్‌పేటలో ఓట్లు గల్లంతైన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

యూసుఫ్‌గూడ, మే 13, ప్రభాతవార్త : సికింద్రాబాద్ పార్లమెంటరీ ఎన్నికల్లో భాగంగా సోమవారం జూబ్లిహిల్స్ నియోజకవర్గం ప్రాంతంలోని షేక్‌పేట్‌లో తమ ఓట్లు గల్లంతు కావడంతో స్థానికంగా ప్రజలు ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న కేంద్ర మంత్రి హుటాహుటీన ఆప్రాంతానికి చేరుకుని ఓటర్ లిష్టలను పరిశీలించారు. షేక్‌పేట్‌లోని బూత్ నెంబర్ 15లో కొత్త ఓటరు జాబితాలో 3వేల ఓట్లు గల్లంతు అయ్యాయని గుర్తించినట్లు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లోనే వారంతా ఓట్లు వేశారని అయితే ఇప్పుడేమో ఓటరు లిష్టులో అవన్ని డిలిట్ అయ్యాయని చెబుతున్నారన్నారు. బీజేపికి వ్యతిరేకంగా అధికారులు ఓట్లను తొలగించినట్లు తెలుస్తుందన్నారు. ఈ ఎన్నికల్లో కేవలం ఒక వర్గానికి చెందిన వారి ఓట్లను మాత్రమే డిలిట్ చేసినట్లు అర్థమవుతుం దన్నారు. వారం కిందటే ఇక్కడ తమ కార్యకర్తలు ఓటరు స్లిప్‌లను పంచారని ఇపుడు లిష్టులో ఓటరు పేరుతో ఎలా డిలిట్ అయ్యాయని ప్రశ్నించారు. సంబందిత అధికారులు కావాలనే ఓటరు లిష్టులో ఓట్లను డిలిట్ చేశారని దీనిపై పోరాడతామన్నారు. ఈవిషయమై ఇప్పటికే జిల్లా ఎన్నికల అధికారికి ఫిర్యా దు చేశామని దీనిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తామని హామీ ఇచ్చామన్నారు. అంతేకాకుండా రాష్ట్ర కేంద్ర ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదు చేయబోతున్నామన్నారు. అనంతం బీజేపి సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షురాలు జూటురి కీర్తిరెడ్డి మాట్లాడుతూ షేక్‌పేట ప్రాంతంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు వేసిన వారిని పార్లమెంటు ఎన్నికలు వచ్చే సరికి ఓట్లు ఎలా తొలగించబడుతాయని ప్రశ్నించారు.వారంతా బీజేపి ఓటర్లనే కావాలని స్థానిక ఎమ్ఐఎమ్, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు కక్ష కట్టి ఓట్లు తొలగించారని మండిపడ్డారు.

నవోదయ కాలనీలో ఓటును వినియోగించుకున్న జూబ్లిహిల్స్ శాసన సభ్యులు మాగంటిగోపినాథ్

ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ జూబ్లిహిల్స్ శాసన సభ్యులు పి.విష్ణువర్ధన్‌రెడ్డి దంపతులు

బోరబండలో ఓటుహక్కును వినియోగించుకున్న గ్రేటర్ హైదరాబాద్ మాజీ ఉపమేయర్ బాబాఫసియుద్దీన్

:ఓటు హక్కును వినియోగించుకున్న వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదిప్యవిజయ్‌కుమార్

ఓటుహక్కును వినియోగించుకున్న అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ దంపతులు

ఓటుహక్కును వినియోగించుకున్న జూబ్లిహిల్స్ నియోజకర్గం బీజేపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే లంకల దీపక్‌రెడ్డి

కూకట్‌పల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

ఓటు వినియోగించుకున్న అనంతరం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కుటుంబ సభ్యులు, వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, మాజీ కార్పొరేటర్ రంగారావు, ఎమ్మెల్సీ కురుమయ్యగారి నవీన్‌కుమార్

కెపిహెచ్‌బి కాలనీ, మే 13, ప్రభాత వార్త : పార్లమెంట్ ఎన్నిక లను పురస్కరించుకుని కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి నియోజ కవర్గాల పరిధిలోని ప్రముఖులు నాయకులు సోమవారం ఓటు హక్కును వినియోగించుకున్నారు. కూకట్‌పల్లిలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఎమ్మెల్సీ కురుమయ్య గారి నవీన్‌కుమార్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కూకట్‌పల్లి లోని శేషాద్రినగర్ కమ్యూనిటీ హాల్లో పోలింగ్ స్టేషన్ 12లో ఓటు హక్కును ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానందనగర్ వివి నగర్ అపార్ట్‌మెంట్ పోలింగ్ బూతులు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు తన ఓటు హక్కును వినియోగించుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ దేశం కోసం భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియో గించుకోవా లని సూచించారు. వివేకా నందన గర్‌లోని సొసైటీ ఆఫీస్‌లో శేరిలిం గంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఆయన సతీమణి శ్యామలా దేవి, కొడుక ు పృథ్వి, కోడలు భార్గవి, వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, మాజీ కార్పొరే టర్ రంగా రావులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే బీఆర్ఎస్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు, నాయిని చంద్రకాంతరావు, కార్తిక్ రావు, రామచందర్, జగదీష్, జనంపల్లి పురంధర్‌రెడ్డి తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు.

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వ రరావు

హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఏజెంట్లు కరువు

చార్మినార్, మే 13 ప్రభాతవార్త : హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో సోమవారం జరిగిన ఎన్నికల పోలింగ్ కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీ తరుపున పోలింగ్ కేంద్రాలలో ఏజెంట్లు లేరు.ఎంఐఎం,బిజెపిలకు చెందిన ఏజెంట్లు పోలింగ్ కేంద్రాలలో ఉన్నారు.కాగా హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఉన్న 1944 పోలింగ్ కేంద్రాలలో అంతంత మాత్రంగానే బిఆర్ఎస్ పార్టీకి పార్టీ తరుపున పోలింగ్ కేంద్రాలలో ఏజెంట్లు ఉన్నారు.కాంగ్రెస్ పార్టీ విషయానికి వస్తే హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ వలీ ఉల్లా సమీర్ కాంగ్రెస్ పార్టీ తరుపున హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బరిలో ఉన్నారు. ఆఖరి క్షణంలో వలీ ఉల్లా సమీర్‌కు కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ లభించింది.

హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్ధి వలీ ఉల్లా సమీర్ కాంగ్రెస్ పార్టీ తరుపున తక్కువ సమయంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.కాగా సోమవారం జరిగిన ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో పాతబస్తీలో ఎక్కడ కాంగ్రెస్ పార్టీ ఏజెంట్లు కనిపించ లేదు.

మృతుడి కటుంబసభ్యులకు డబ్బు అందజేస్తున్న శ్రవణ్‌రెడ్డి

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కేశంపేట, మే 13, ప్రభాతవార్త కేశంపేట మండల పరిధిలోని పుట్టోని గూడ గ్రామపంచాయతీ కంకిరాల తండాలో శనివారం మూడవత్‌రాజు సుశీల కుమారుడు నితిన్‌మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులకు సోమవారం కేశంపేట జడ్పిటీసీ విశాల శ్రవణ్ రెడ్డి 5000 వేల రూపాయలను ఆర్థిక సాయంగా అందజేశారు.

ఘనంగా మాతృ దినోత్సవ వేడుకలు

మాతృ దినోత్సవం కేక్‌కట్ చేస్తున్న మహిళలు

షాబాద్, మే 13, ప్రభాతవార్త : సృష్టిలో అమ్మను మించిన దైవం లేదని మహిళా సంఘం నాయకురాలు ఉమారాణి అన్నారు. అంతర్జాతీయ మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం రాత్రి మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో మహిళలతో కలిసి కేక్‌కట్ చేసి మహిళలకు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... సృష్టిలో అమ్మను మించిన దైవం ఏదీ లేదన్నారు. ప్రేమను పంచాలన్నా, దండించాలన్నా, దగ్గరకు తీసుకోవాలన్నా, తల్లికి మాత్రమే దయాగుణం కలిగి ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబ సభ్యులకు డిసిసిబి డైరెక్టర్ పరామర్శ

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

కడ్తాల్, మే 13 ప్రభాతవార్త : కడ్తాల గ్రామంలో ఓ ప్రైవేట్ పాఠశాలకు చెందిన గురువర్యులు విద్యాబుద్ధులు నేర్పించిన ఎస్. సుదర్శన్ ఆదివారం రాత్రి అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న 1999 బ్యాచ్‌కు చెందిన పూర్వపు విద్యార్థులు డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు, కడ్తాల్ పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్‌గుప్తా, అనిల్, నరెందర్, రఘునాథ్, సుజాత, శ్రీనాథ్‌లతో కలిసి గురువు సుదర్శన్ భౌతికకాయాన్ని సందర్శించి ఆయనకు నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించి ఎల్లవేళలా తమ సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో అనిల్, నరెందర్, రఘునాథ్, సుజాత, శ్రీనాథ్ ఉన్నారు.

నా ఓటును అధికారులే దొంగలించారు

-పోస్టల్ బ్యాలెట్ పేర సొమ్మును ఓటు వేసిన పోలింగ్ సిబ్బంది
-ఓటింగ్‌కు వెళితె తాఫిగా సమాదానం ఇచ్చిన అధికారులు
-మీడియాను ఆశ్రయించడంతో స్పందించి, ఓటు ఇచ్చిన అధికారులు

ఓటు వేసెందుకు అనుమతి ఇవ్వడం లేదని స్లీప్ చూపుతున్న సుదాకర్

బంట్వారం, మే13, (ప్రభాతవార్త): ఎన్నికల సిబ్బంది సైతం దొంగ ఓటు వేస్తున్నట్లు సోమవారం జరిగిన ఎన్నికల్లో బట్ట భయలు అయింది. అధికారుల నిర్లక్ష్యం వల్ల సామ్యాల ఓట్లు సైతం తస్కరిస్తున్నారు. ఇందుకు సంబందించిన మండల కేంద్రంలోని పోలీంగ్ బూత్ నెంబర్ 253లో సీరియల్ నెంబర్ 198 న సుధాకర్ అనే నిరుద్యోగి ఉన్నాడు. అయితె సొమవారం ఉదయం 9 గంటలకు తన ఓటు వేసెందుకు వెళ్ళగా అక్కడ నీ ఓటు ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్లో పోల్ అయిందని స్థానిక ఎన్నికల బూత్ అధికారి చెప్పారు. దీంతో కంగు తిన్న ఆ యువకుడు నే ఎలాంటి ఉద్యోగిని కాదు. నే ఎక్కడ ఓటు వేయలేదు. నా ఓటు ఎలా పోస్టల్ బ్యాలెట్లో ఓటు ఎలా వేస్తారని ప్రశ్నించాడు. ఇందుకు సదరు అధికారులు సరైన సమాదానం ఇవ్వకుండ నీవు అధికారు లకు ఫిర్యాదు చేసుకోవాలని సలహా ఇచ్చారు. నాకు ఓటు ఇవ్వాల్సిందె నే ఓటు వేసి వెళ్తా అని భీష్మించుకు కూర్చున్న అధికారులు మాత్రం అుమతించలేదు. దీంతో చేసేది ఏమిలేక భయటికి వచ్చి సహాయ ఎన్నికల అధికారిని సంప్రదించిన ఫలితం కనిపించ లేదు. అయితె అక్కడ ఉన్న విలేకరులతో తన గోడు ు వెళ్ల బోసుకున్నాడు. ఈ విషయమై పైస్థాయి అధికారులకు, పోలీసులకు విలేకరులు వివరణ కోరడంతో, తమ పై స్థాయి అధికారులతో చర్చించి, అవకాశం ఉంటే అ ుమతిస్తామని చెప్పారు. తదానంతరం జిల్లాపై స్థాయి అధికారులతో చర్చించి సాయంత్రం 3 గంటల ప్రాంతంలో ఓటు ు వేసెందుకు ఆ యువకుడిని అ ుమ తించారు. దీంతో సుధాకర్ ఓటు ు వేశాడు.

కొందుర్గులో క్యూలో నిల్చున్న ఓటర్లు

పులుమామిడిలో ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్సీ యాదవరెడ్డి

చించల్ పేటలో ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

ఓంటింగ్ సరళిని మున్సిపల్ చైర్మన్ కొండల్‌రెడ్డి అడిగితెలుసుకుంటున్న ఆపార్టీ రాష్ట్ర నాయకుడు సిహెచ్. భద్రారెడ్డి

జిన్నారంలో ఓటును వినియోగించుకున్న యువకులు

ప్రశాంతంగా పోలింగ్

నవబుపేటలో..

నవాబుపేట,మే 13, ప్రభాతవార్త సోమవారం నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగాయి. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య స్వగ్రామం చించల్ పేటలో ఓటుహక్కును వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్సీ కొంపల్లి యాదవరెడ్డి స్వగ్రామం పులుమామిడిలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. 46 పోలింగ్‌స్టేషన్లలో అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. నాలుగు రూట్లుగా ఏర్పాటు చేశారు.ఈ నేపథ్యంలో ఓటర్లు ఓటుహక్కును స్వచ్ఛగా సద్వినియోగం చేసుకున్నారు. ఎన్నికల నిర్వహనాధికారి తహసీల్దార్ జయరాం ఎన్నికల సరళిని పర్యవేక్షించారు. ఎక్కడ ఎలాంటి అంఛనీయసంఘటనలు చోటు చేసుకోలేదు. మండలంలో మొత్తం 36942 ఓటర్లు వీటిలో పురుషులు 1859, మహిళలు 18350 ఓటర్లు ఉన్నారు. గతంలో పోల్చుకుంటే పార్లమెంట్ ఎన్నికల్లో ఈ సారి గ్రామాల్లో కొంత హల్‌చల్ కనిపించింది. ఓటింగ్ సమయాన్ని ఒక గంట అధికంగా సాయంత్రం ఆరుగంటల వరకు పొడిగించడంతో ఓటర్లు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు.

పాపిరెడ్డిగూడలో ఓటువేసిన జడ్పిటిసి విశాల

కేశంపేట, మే 13, ప్రభాతవార్త కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామంలో జడ్పిటిసి విశాలా శ్రవణ్‌రెడ్డి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటు వేయడంలో నిర్లక్ష్యం వహించకుండా యువత ముందుండాలని యువత చేతిలో దేశ భవిష్యత్తు మన బాధ్యత భారత ప్రజాస్వామ్యం పటిష్టంగాఉండడానికి ఓటే పునాది అని పేర్కొన్నారు. ప్రజల హక్కుల పరిరక్షణ ఓటుతోనే సాధ్యం అవుతుందని చెప్పారు. ఓటువేయడంపై నిర్లక్ష్యం చేయొద్దని అన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు వేయాలి. ప్రజాస్వామ్య రక్షణలో యువత పాత్ర ఎంతో కీలకమని ఆమె యువతకు సూచించారు.

ఘట్‌కేసర్,పోచారంలలో పోలింగ్ ప్రశాంతం

ఘట్‌కేసర్ రూరల్, మే 13, ప్రభాత వార్త: పోచారం మున్సిపల్‌తో పాటు ఘట్‌కేసర్ మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం జరిగిన పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఓటర్లు ఉదయం నుండి సాయంత్రం వరకు ఓంటింగ్‌లో పాల్గొని ఓట్లు వేయడం కనిపించింది. ఆయా పార్టీల నాయకులు మద్దతుదారులు పోలింగ్ బూత్‌ల వద్ద వేచియుండి ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు చివరివరకు యత్నించారు. పోచారం మున్సిపల్‌తో పాటు మండలంలోని అవుశాపూర్, అంకుశాపూర్, ప్రతాప సింగారం, కాచవాని సింగారం, కొర్రెముల తదితర గ్రామాల్లో పోలింగ్ సరళిని బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు పర్యటించి పర్యవేక్షించారు. బీఆర్ఎస్ మున్సిపల్ ప్రెసిడెంటు మందాడి సురేందర్ రెడ్డి, చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డిలు మున్సిపల్‌లోని పోలింగ్ బూత్‌లను సందర్శించి ఓంటింగ్ సరళిని తెలుసుకున్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సిహెచ్. భద్రారెడ్డి అన్నోజిగూడలోని పోలింగ్ బూత్‌లను సందర్శించి ఓంటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. బీజేపీ నాయకుడు ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, గొంగళ్ల బాలేశ్ కురుమలు పోచారం మున్సిపల్‌తో పాటు ఆయా గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను సందర్శించి పోలింగ్ సరళి అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి అవుశాపూర్‌లో, పోచారం మున్సిపల్ చైర్మన్ బి.కొండల్ రెడ్డి బి. కొండల్ రెడ్డి అన్నోజిగూడలో, జడ్పీ చైర్మన్ ఎం. శరత్‌చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్ రెడ్డిలు తమ స్వంత గ్రామం అయిన ప్రతాప సింగారంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోచారం మున్సిపల్‌తో పాటు మండల వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.

యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు

కేశంపేట, మే 13, ప్రభాతవార్త యువత ప్రతి ఒక్కరూ ఓటుహక్కును సద్వినియో గించుకుంటే దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించి ప్రజాస్వామ్య దేశాన్ని పరిరక్షించుకునే అవకాశం ఉంటుందని కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడవీరేశం అన్నారు. సోమవారం మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మండల పరిధిలోని చౌలపల్లి గ్రామంలో తమఓటు హక్కును వినియోగించుకున్నారు.

కోట్‌పల్లిలో..

కోట్‌పల్లి మే 13, ప్రభాతవార్త; మండల కేంద్రంలో అన్ని గ్రామ పంచాయతీలో ప్రశాంతంగా పార్లమెంట్ ఎన్నికలు ముగిశాయి. సోమవారం నాడు ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రజలు తమతమ గ్రామాలల్లో ఓటు హక్కును వినియోంగిచుకున్నారు. యువతి యువకులు, సైతం గ్రామాలల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి అవంచానీయ సంఘటనలు జరగకుండా పోలీసు గట్టి బందబస్తు నిర్వహించారు. కోట్‌పల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఉదయం అర్ధగంట సేపు ఈవీఎం మోరహించింది. తరువాత అధికారులు ఈవీఎంను సరి చేయడంతో గ్రామ ప్రజలు ఓటును వినియోగించుకున్నారు.

ఓటుహక్కును వినియోగించుకున్న జెడ్పిచైర్‌పర్సన్

పెద్దేముల్ మండలంలో..

పెద్దేముల్, మే 13, ప్రభాతవార్త: పెద్దేముల్ మండలంలోని ఆయా గ్రామాలలో సోమవారం నిర్వహించిన పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగిం ది. ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరితమ తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. సూర్యుని ప్రతాపం తక్కువగా ఉండటంతో మద్యాహ్నం కూడా ఓటర్లు బారులు తీరి ఓటు హక్కును వినియోగించుకున్నారు.అయితే ఆయా గ్రామాలలో ఓట్లు వేసేందుకు దూర ప్రాంతాలలో ఉన్న ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చిన వారి ఓట్లు తీసివే యడంతో నిరాశతో వెనుదిరిగారు. పెద్దే ముల్ మండల కేంద్రంలోజిల్లా పరిషత్ పాఠశాల లోని పోలింగ్ కేంద్రాన్ని ఎఫ్ ఎస్ఎల్ టీమ్ సందర్శించారు. మండలంలో చెదురు ముదు రు ఘటనలు మినహాఎక్కడ కూడా ఏలాంటి అవాంచనీయమైన సంఘటనలు జరు గకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

ధారూర్‌లో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

ధారూర్,మే 13, ప్రభాతవార్త ధారూర్ మండలంలోని లోకసభ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.సోమవారం ఉదయం 7 నుంచి సాయంత్రం 6గంటల వరకు ఓటింగ్ కొనసాగింది. మండల వ్యాప్తంగా 47 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. మొత్తం 35593 మంది ఓటర్లు ఉండగా 17525 పురుషులు,18067 మహిళలు ఉన్నారు. మండల వ్యాప్తంగా 74.1 పోలింగ్ శాతం నమోదైయింది. వికలాంగులకు ఓటు వేయడానికి వెళ్లడానికి పోలింగ్ కేంద్రాలలో చక్రాల కూర్చీలను అధికారులు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు తగిన ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద వైద్యసిబ్బంద అందుబాటులో ఉన్నారు. అనంతరం పోలింగ్ ముగిసిన తర్వాత ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు.

బంట్వారంలో..

బంట్వారం, మే13, (ప్రభాతవార్త): సోమవారం నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల ఓటింగ్ మండలంలో 72.20 శాతంగా నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. అయితే ఉదయం మండల కేంద్రంలోని 253 బూత్లో ఒక గంట పాటు ఈవిఎం మొరాయించగా ఓటర్లకు ఇబ్బందులకు గురైయారు. దీంతో గంట పాటు ఆలస్యంగా ఓటింగ్ ప్రారంభమైనట్లు స్థానికులు చెప్పారు. ఇవే కాక మండలంలోని పలు బూత్లలో ఓటరు జాబితాల్లో కొన్ని తప్పులు దొర్లడంతో ఓటర్లు అయోమయానికి గురైయారు. ఓటు వేసెందుకు వచ్చిన వారు రెండు, మూడు సార్లు బూత్ల వద్దకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. బొపునారంలో ఒక బూత్లో డెలిటెడ్ ఉన్న ఓట్ల ు సైతం అ ుమతించినట్లు ఓటర్లు తెలిపారు. దీనిపై అధికారుల ు అడుగాగ కొన్ని పొరపాట్ల ఉన్న వాటివి ప్రత్యేకంగా జాబితా ఉందని, దీంతో అ ుమతించినట్లు చెప్పారు. ఉదయం నిదానంగా ఓటర్లు వచ్చి తమ ఓటు హక్కు ు వినియోగించుకున్నారు. మధ్యాహ్నం వరకు 50 శాతం పోలింగ్ పూరైనట్లు అధికారులు వెల్లడించారు. కాగ 2 గంటల ుండి ఓటింగ్ కొంత నిదానంగా కొనసాగిం దన్నారు.

కొందుర్గులో..

కొందుర్గు, మే 13, (ప్రభాతవార్త) : లోక్‌సభ ఎన్నికల సందర్భంగా నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. సోమవారం మండల పరిధిలోని గ్రామాల్లో ఓట్లు వేయటానికి ఉదయం 7 గంటలకు పోలింగ్ కేంద్రాల వద్దకు ఓటర్లు అధార్‌కార్డులు, పోలింగ్ చీటీలను పట్టుకొని వచ్చి క్యూలో నిలబడటం కన్పించింది. మధ్యాహ్నం ఒంటి గంట వరకు అన్ని గ్రామాల్లో 50 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. మండలంలో ఎక్కడ ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరుగలేదు. స్థానిక ఎస్సై కృష్ణ ఆధ్వర్యంలో పూర్తి పోలీస్ బందోబస్తు నిర్వహించారు. షాద్‌నగర్ ఏఎస్పీ రంగస్వామి కొందుర్గులోని పోలింగ్ బూతులను పరిశీలించి ఎస్సై కృష్ణను పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి మండలంలోని పలు గ్రామాలకు వెళ్లి పోలింగ్ సరళిని తెలుసుకున్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు పోలింగ్ కేంద్రాలకు వస్తున్న ఓటర్లకు అడ్డు వెళ్లి పోటపోటీగా ఓట్లను అభ్యర్థించటం కనిపించింది. కొందుర్గులో ఓటు వేయటానికి కందుకమల అంజయ్యగౌడ్(85) అనే వృద్ధుడు వీల్‌ఛైర్‌లో వెళ్లి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే తొలిసారి ఓటు హక్కు వచ్చిన గాయత్రి ఓటు వేశారు. ఇంకా మండలంలోని రంగాపూర్, చెర్కపల్లి, ముట్పూరు, మహాదేవ్‌పూర్, గంగన్నగూడెం, తంగళ్లపల్లి, పర్వతాపూర్, గ్రామాల్లో పోలింగ్ వేగంగా జరిగింది.

కందుకూరులో..

కందుకూరు, మే 13, ప్రభాతవార్త: కందుకూరు మండలంలో సోమవారం లోక్‌సభకు జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఓటర్లు ఉత్సాహంగా వెళ్లి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. చేవెళ్ల పార్లమొటు నియోజకవర్గం, మహేశ్వరం శాసనసభ నియోజకవర్గం పరిదిలోని కందుకూరు మండలంలో 35 గ్రామ పంచాయతీల పరిదిలో 50.537 ఓటర్లకు గాను 61 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఉదయం 7 గంటలనుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. సరస్వతిగూడ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో జిల్లాపరిషత్ చేర్పర్సన్ డా అనితాహరినాద్‌రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకోగా ఎంపిపి మందజ్యోతి పాండు తిమ్మాపురం గ్రామంలో, జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి కందుకూరు గ్రామంలో, జిల్లా బిజెపి అధ్యక్షులు బోక్క నర్సింహ్మారెడ్డి కొత్తగూడ గ్రామంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయిరెడ్డిగూడ గ్రామంలోని 471 పోలింగ్ కేంద్రంలో 102 సంవత్సరాల శతాదిక వృద్దురాలు సత్తినేని రామచంద్రమ్మ కుటుంబ సభ్యుల సహకారంతో పోలింగ్ కేంద్రానికి వచ్చి తన ఓటుహక్కును వినియోగించుకుని సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. మీర్ఖాన్‌పేట గ్రామంలో ఇరువార్గల మద్య స్వల్ప ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు లాటీచార్జీ చేసి అల్లరిమూకలను చెదరగొట్టారు. మండల పరిదిలోని 472 కొత్తగూడ, 476 కొత్తూరు గ్రామాల పరిదిలోని పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రారంబంలో ఇవిఎంలు అరగంటపాటు మోరాయించగా అధికారులు వాటిని సరిచేసి పోలింగ్‌ను కొనసాగించారు. లోక్‌సభ ఎన్కిలు కావడం పోలింగ్ సమయం అదికంగా ఉండడంతో ఒటర్లు పోలింగ్ కేంద్రాలకు మందకోడిగా రావడం జీవనోపాదికోసం వేరువేరు ప్రాంతాలలో ఉన్న వారు రాకపోవడంతో గత శాసనసభ ఎన్నికలతో పోలిస్తే పోలింగ్ శాతం తక్కువగా కనిపించింది.

కొత్తూర్‌లో..

కొత్తూర్, మే 13, ప్రభాతవార్త : లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా సోమవారం కొత్తూర్ పురపాలకతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. గత ఎన్నికలతో పోల్చుకుంటే ఈసారి ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెరిగింది. ఉదయం 7గంటల నుండి ఓటర్లు తమ తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలింగ్ బూత్‌కు చేరుకుని ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని కొడిచెర్ల గ్రామంలో, కోడిచెర్ల తాండవాసులు తమ తండాలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేయలేదని ఓటు వేయకుండా ధర్నాకు దిగారు. దీంతో తహసీల్దార్ సబంధిత అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని వారికి రవాణ సౌకర్యం కల్పించి వచ్చే ఎన్నికల్లో పోలింగ్ బూత్ కల్పిస్తామని నచ్చ చెప్పారు. మండలంలో మొత్తం ఓట్లు 26,477 ఓట్లకు 21538 ఓట్లు 81శాతం పోలయ్యాయి.

కడ్తాల్‌లో..

కడ్తాల్,మే 13 ప్రభాతవార్త : కడ్తాల్ మండల వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగాయి. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానానికి సోమవారం పోలింగ్ జరిగింది.కడ్తాల్ పట్టణంలో ఉదయం పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచే పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు భారీగా చేరుకుంటున్నారు. ఎండలు, వర్షం భయం కారణంగా త్వరగా ఓటేస్తే మంచిదని అభిప్రాయపడ్డారు జనాలు. పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుంచే బారులు తీరారు. మండల వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. రావిచేడ్ గ్రామంలో డిసిపి,ఎసిపి, పోలింగ్ స్టేషన్‌ను సందర్శించారు. ఆయా గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఆయా పార్టీల అభ్యర్థులు సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. కడ్తాల్, కర్కల్‌పహాడ్ గ్రామాల్లో కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి మల్లురవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఓటింగ్ సరళిని పరిశీలించారు. కడ్తాల్ మండల వ్యాప్తంగా 75.6% పోలింగ్ నమోదైంది. ఎలాంటి అవాంఛీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు సిబ్బంది గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

షాబాద్ మండలంలో..

షాబాద్, మే 13, ప్రభాతవార్త : షాబాద్ మండలంలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. సోమవారం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ జరిగింది. మండలంలో మొత్తం 46,609మంది ఓటర్లు ఉండగా 70శాతం పోలింగ్ నమోదు అయ్యింది. అందులో యువత ఓటు హక్కును ఎక్కువగా వినియోగించుకున్నారు. కొమరబండలో ఈవీఎం మొరయించడంతో ఒక గంట పోలింగ్ అలస్యంగా జరిగింది. షాబాద్ ఎన్నికల అధికారి అన్వర్ పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించి ఎన్నికల సరళిని పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల సమస్యత్మాక గ్రామాలపై ప్రత్యేక బందోబస్తు నిర్వహించి ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నామని రాజేంద్రనగర్ అడిషనల్ డీసీపీ విజయ్‌కుమార్ అన్నారు. ఆయన హైతాబాద్ గ్రామంలో పోలింగ్ బూత్‌లను సందర్శించారు. కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్ కుమ్మరిగూడ పోలింగ్ సెంటర్‌ను పరిశీలించిన అనంతరం ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ఓటు హక్కును వినియోగించుకున్న జడ్పీటీసీ విశాల

సాయిరెడ్డిగూడ గ్రామంలో ఓటుహక్కును వినియోగించుకున్న 102 సంవత్సరాల శతాధిక వృద్ధురాలు

పెద్దేముల్‌లో ఓటు వినియోగించుకున్న నాయకులు

ధారూర్‌లో ఓటు హక్కును వినియోగించడానికి వచ్చిన మహిళలు

ధారూర్‌లో మైలారం పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్

బంట్వారంలో బారులు తీరిన ఓటర్లు



ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లు

రావిచేడ్ గ్రామంలో పోలింగ్ స్టేషన్‌ను సందర్శించిన డిసిపి, ఎసిపి

పోలింగ్ బూత్‌ను ప్రారంభిస్తున్న వృద్ధ ఓటర్లు

ఓటు వేసేందుకు క్యూ లైన్‌లో ఉన్న ఓటర్లు

మొయినాబాద్‌లో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు : ఎమ్మార్వో గౌతం కుమార్

70.43 శాతం ఓటింగ్ నమోదు

మొయినాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త మొయినాబాద్ మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ప్రశాం తంగా ముగిసింది. ఎమ్మార్వో గౌతం కుమార్ ఆధ్వ ర్యంలో ప్రతి ఎన్నికల కేంద్రాన్ని ఎప్ప టికప్పుడు సందర్శిస్తూ మానిటరింగ్ చేస్తూ ఎలాంటి అవకతవకలు

జరగ కుండా పకడ్బంధీగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొయినా బాద్ మండల ఎమ్మార్వో గౌతంకుమార్ మం డలంలోని సోమవారం మొయినాబాద్ తహసీల్దార్ తోల్‌కట్ట, నక్కలపల్లి యెత్‌బార్‌పల్లి కేతిరెడ్డి పల్లి కనకమామిడి సురంగల్ గ్రామాలలోని వివిధ పోలింగ్ కేంద్రాలను ఎల క్షన్ జరుగు విధానాన్ని పరిశీలించడం జరిగింది. మొయి నాబాద్ మండలం కేం ద్రంలో ఆరుగంటలు చేరేవరకు 70.43 శాతంగా ఓట్లు నమోదు అయి నట్లు ఎమ్మార్వో తెలిపారు. ప్రతి గ్రామంలో పకడ్బం ధీగా ఎన్నికలు జరిగాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియ నిర్వహించిన స్థానికులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఆమనగల్లులో..

ఆమనగల్లు, మే13, ప్రభాతవార్త: ఆమనగల్లు మండలంలో పార్లమెంట్ ఎన్నికలు సోమవారం పోలింగ్ ప్రశాంతంగా జరిగాయి. ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుం డా ప్రశాంత వాతావరణం లో ముగిసాయి. ఉదయం 7గంటల నుండి సాయంత్రం 6వరకు ఓటింగ్ ప్రక్రియ కొనసాగించగా, ప్రజలు తమ ఓటు హక్కును వినియో గిం చుకున్నారు. మం డల పరిధిలోని 37 కేంద్రాల్లో ఓటర్లు ఓటును వినియోగిం చుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అధికారులు పలు సౌకర్యాలు కల్పించారు. గతంతో పోలిస్తే ఈసారి పోలింగ్ శాతం పెరిగి నట్లు కనిపిస్తుంది. సాయంత్రం 6తరువాత పలు కేంద్రా ల్లో ఓటర్లు మిగిలిపోవడంతో వారికి మరింత సమయం కేటాయించారు. స్థానిక పోలీసులతోపాటు కేటాయించిన ప్రత్యేక బలగాలు గట్టి బందోబస్తు నిర్వహించాయి. మధ్యా హ్నం ఒంటిగంట వరకు 46.82శాతం ఓటింగ్ నమోదు కాగా 3గంటల వరకు అది 60.02 శాతం చేరుకుంది.

రాష్ట్రంలో మెజార్టీ పార్లమెంటు స్థానాలు కాంగ్రెస్ కైవసం

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

జోగిపేట, మే 13, ప్రభాతవార్త: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ పార్లమెంటు స్థానాలను కైవసం చేసుకుంటోందని రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ధీమా వ్యక్తం చేశారు. సోమవా రం జోగిపేటలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో పోలింగ్ బూత్ 196లో ఓటుహక్కును వినియోగించుకున్నారు. అనంతరం పాత్రికేయు లతో ఆయన మాట్లాడుతూ దేశంలోకూడా ప్రజలు మార్పు కోరుకుంటు న్నారని, ఇండియా కూటమి అత్యధిక స్థానాలు గెలుపొంది అధికారం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. బిజెపికి రెండు వందల కన్నా ఎక్కువ సీట్లు రావన్నారు. ఇకపోతే రాష్ట్రంలో త్రిముఖ పోటీ లేదని, ప్రజలంతా కాంగ్రెస్ వైపేఉన్నారని, ఈ పరిస్థితుల్లో 12 నుంచి 14 ఎంపి స్థానాలను తాము కైవసం చేసుకోనున్నామని ఆయన అన్నారు. జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి సురేష్ శెట్కార్ భారీ మెజార్టీతో విజయం సాధించనున్నారని, అందులో భాగంగా అందోలు నియో జకవర్గంలో కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ వస్తుందని ఆయన అన్నారు. కాగా మంత్రి దామోదర్‌తోపాటు ఆయన కూతురు త్రిష కూడా ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనవెంబడి సీనియర్ నాయకులు జగన్మోహన్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మెన్ గూడెం మల్లయ్య, కౌన్సిలర్లు సురెందర్‌గౌడ్, రంగ సురేష్‌గుప్త, ఆకుల చిట్టిబాబు, డాకూరి శివశంకర్, కోరబోయిన నాగరాజు, దుర్గేష్, చందర్, పార్టీ ముఖ్య నాయకులు పట్లోల్ల ప్రవీన్, డాకూరి వెంకటేశం పాల్గొన్నారు.

శివంపేట పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

-వికలాంగులకు ఓటు వేసేందుకు సౌకర్యాల కల్పన

చౌటకూరు, మే 13, ప్రభాతవార్త: మండల పరిధిలోని శివంపేట్‌లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సోమవారం పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని కొనసాగుతున్న పోలింగ్‌ను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించి, ఓటర్లను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఓటర్లకు ఇబ్బందులు కల్గకుండా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పోలింగ్ అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ ఈశ్వర్ రాణి తదితరులు ఉన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని ఆయా ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఓడలన అధికారి ఈశ్వర్ రాణి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ప్రశాంతంగా పార్లమెంట్ ఎన్నికలు

-ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు

సంగారెడ్డి బ్యూరో, మే 13 ప్రభాతవార్త:

ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో సోమవారం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎన్నికల సరళి సాయంత్రానికి ముగిసే సరికి మెదక్ పార్లమెంట్‌లో నుంచి 71.33 శాతం ఓట్లు, జహీరాబాద్ పార్లమెంట్‌లో 71.91 శాతం ఓట్లు పోలయ్యాయి. ఉదయం 7 గంటల నుంచే ఓటర్లు ఓటు వేయ డానికి పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఎండలు ఎక్కువగా ఉండటంతో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పోలింగ్‌లో ప్రము ఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ సతీ సమేతంగా సంగారెడ్డిలోని పోలింగ్ కేంద్రంలో 106/39లో ఓటుహక్కును వినియోగించుకున్నారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సదాశివపేట్‌లోని పోలింగ్ కేంద్రం లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. సంగారెడ్డి జిల్లా మాజీ కలెక్టర్, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్ సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలోని పోలింగ్ కేంద్రంలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో సమ స్యాత్మక పోలింగ్ కేంద్రాలవద్ద ప్రత్యేక పర్యవేక్షణచేపట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఎన్నికల సరళిని ఎప్పటిక ప్పుడు తెలుసుకుంటూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు.

పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేస్తూ సెల్ఫీ దిగిన యువకుడు

నర్సాపూర్ మే, 13. ప్రభాతవార్త : మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన మంగలి గణేశ్ పోలింగ్ సిబ్బందికి తెలియకుండా సెల్‌ఫోన్‌తో పోలింగ్ కేంద్రంలోకి వెళ్లి ఓటు వేస్తు సెల్ఫీ దృశ్యం చిత్రీ కరించాడు. అంతటితో ఆగకుండా తాను ఓటు వేస్తున్న దృశ్యాన్ని పలు వాట్సాఫ్ గ్రూపుల్లో కి ఫార్వర్డ్ చేశాడు. దీంతో నర్సా పూర్ వ్యాప్తంగా ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. పోలిం గ్ సిబ్బంది నిర్లక్ష్యంతోనే ఆ యువకుడు సెల్‌ఫోన్‌తో వెళ్ళి ఓటు వేస్తున్న దృశ్యాన్ని చిత్రీకరించాడని పలువురు రాజకీయ పార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై నర్సాపూర్ ఎస్ఐ పుష్పరాజ్‌ను వివరణ కోరగా ఎన్నికల కమీషన్ నిభం ధనలకు విరుద్ధంగా సెల్‌ఫోన్ ఫొటో నుంచి గ్రూపుల్లో ఫార్వర్డ్ చేసిన మంగలి గణేశ్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పుష్పరాజ్ తెలిపారు.

మేడ్చల్,మల్కాజ్‌గిరి జిల్లాలో ఓటింగ్ ప్రశాంతం

మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ మల్కాజ్‌గిరి ఎంపి ఎన్నికల నేపథ్యంలో అంతాయిపల్లిలో తన ఓటు హక్కును వినియోగించుకున్న దృశ్యం

మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగ ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవటానికి శామీర్‌పేట పోలింగ్ కేంద్రం వద్ద నిలబడి ఉన్న ఓటర్ల దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 13, ప్రభాతవార్త

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో మల్కాజ్‌గిరి లోకసభ స్థానంకు జరిగిన ఎన్నికలు సోమవారం ప్రశాంతంగ జరిగాయి. మల్కాజ్‌గిరి ఎంపి పరిధిలో సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ పూర్తి వరకు 48శాతం నుంచి 50శాతం వరకు మధ్యలో జరిగి ఉంటుందని భావిస్తున్నారు. పోలింగ్ వివరా లు అధికారికంగ ఏడు అసెంబ్లీ స్థానాలకు సంబంధించి పూర్తి వివరాలు ఆలస్యంగ వెలువడే అవకాశం ఏర్పడింది. సోమవారం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ఎన్నిక (పోలింగ్) జరిగింది. మేడ్చల్ జిల్లా కలెక్టర్, మల్కాజ్‌గిరి ఎన్నికల రిటర్నింగ్ అధికారి గౌతమ్ జిల్లాలోని అంతాయిపల్లిలోని పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించు కున్నారు. జిల్లా వ్యాప్తంగ పోలింగ్ ప్రశాంతంగ జరిగింది. మల్కాజ్‌గిరి ఎంపి పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోలింగ్ మాత్రం సాయంత్రం 5గంటల వరకు మాత్రం మేడ్చల్ నియోజకవర్గంలో 52.12శాతం, మల్కాజ్ గిరిలో 42.37శాతం, కుత్బుల్లాపూర్‌లో 48.2శాతం, కూకట్‌పల్లిలో 43.23శాతం, ఉప్పల్‌లో 44.93శాతం, ఎల్‌బినగర్‌లో 43.76శాతం, కంటోన్మెంట్‌లో 47.88శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. అయితే సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ కొనసాగటం తో పలువురు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవటా నికి ఓటర్లు నిలబడి ఉండటం జరిగింది. మల్కాజ్‌గిరి లోకసభ స్థానంలో సాయంత్రం 6గంటల వరకు 48నుంచి 50శాతం వరకు పూర్తి పోలింగ్ జరిగి ఉంటుందని చెప్పవచ్చు. ఎన్నికల ఓటింగ్ సరళిని జిల్లా ఎన్నికల పరిశీలకులు పర్యటించి పరిశీలించినట్లు తెలిపారు. ఆయా నియోజకవర్గాల్లో పోలింగ్ శాతం మరో 2నుంచి 5శాతం వరకు పెరిగే అవకాశం ఉంటుందని చెప్పవ చ్చు. అదే విధంగ జిల్లాలో పోలీసు ఉన్నతాధికారులు కూడ పర్యటించి పోలింగ్ సరళిని పరిస్థితితులను పరిశీలించారు. ఎంపి ఎన్నికల సందర్భంగ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయటం జరిగింది. ప్రతి నియోజకవర్గంలో కొన్ని మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఓటర్లను ఆకట్టుకునే విధంగ ఏర్పాటు చేయటం ఓటర్లు ఉత్సాహంగ పాల్గొని ఓటును వినియోగించుకున్నారు. గ్రామీణ ప్రాంతం మేడ్చల్ నియోజకవర్గంలో అధికంగ పోలింగ్ జరుగగా పట్టణ ప్రాంతం నియోజకవర్గాల్లో మాత్రం అనుకున్నంతగ పోలింగ్ శాతం నమోదు కాలేదని చెప్పవచ్చు. మేడ్చల్ జిల్లా పరిధిలోని ఐదు నియోజకవర్గాలకు సంబంధించి ఈవిఎంలను మేడ్చల్ జిల్లా పరిధిలోని కీసర మండలం బోగారంలోని హోళీమేరి కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్‌లకు తరలించి భద్రపర్చటానికి పోలీసు బందోబస్తుతో తరలించటం జరిగింది. ఎల్‌బినగర్, కంటోన్మెంట్ నియోజకవర్గాలకు సంబంధించి ఆయా ప్రాంతాల్లో డిస్ట్రిబూషన్ కేంద్రాల స్ట్రాంగ్ రూమ్‌లకు ఈవిఎం మిషన్‌లను తరలించినట్లు సమాచారం. జూన్ 4న ఎన్నికల ఓట్ల కౌంటింగ్ లెక్కింపు కీసరలోని హోళీమేరీలో జరుగనుంది.

పరిగిలో తమ ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి

సాల్వీడులో తన తొలి ఓటు హక్కును వినియోగించుకున్న మహేశ్వరి

దోమ మండలం శివరెడ్డిపల్లిలో ఓటుహక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

కుల్కచర్ల, పరిగి, దోమ మండలకేంద్రాల్లో..

కుల్కచర్ల, పరిగి, దోమ, ఏప్రిల్ 13, ప్రభాతవార్త. పరిగి నియోజకవర్గంలో దోమ, పరిగి, కుల్కచర్ల, చౌడాపూర్, పూడూర్, మండలాల్లో సోమవారం నాడు జరిగిన పార్లమెంట్ ఎన్ని కలు ప్రశాంతగా ముగిశాయి. దోమ మం డల పరిదిలోని శివారెడ్డిపల్లి గ్రామములోని ప్రభు త్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రములో పర్గిఎమ్మెల్యే టి.రాంమెహన్‌రెడ్డి కుటుంబసభ్యులు ఓటు వేశారు. పర్గి నిమోజకవర్గం బిజెపి ముఖ్య నాయకులు శరత్‌కు మా ర్‌రెడ్డి తమ స్వంత గ్రామము మోత్కూర్‌లో ఓటు వేశారు. పర్గి మాజిఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి దంపతులు పర్గిలోని ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ కేంద్రములో ఓటు వేశారు. పరిగి మండలములో 62.59 శాతం, కుల్కచర్ల మండలములో 63.79 శాతం దోమ మండలములో 63.55 శాతంపోలింగ్ నమోదు జరిగి నట్లు ఎన్నికల అదికారి తెలిపారు. ప్రదానపార్టీలు అయిన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలనాయకులు పర్గి నియోజక వర్గంలోని అన్ని మండలాల్లో పోలింగ్ బూత్‌లలో జరుగుతున్న ఎన్నికలను పరిశీలించారు. దోమ మం డలములోని కాంగ్రెస్‌పార్టీ అద్యక్షులు విజయకుమార్‌రెడ్డి దోమలో, బిఆర్ఎస్‌పార్టీ అద్యక్షులు గోపాల్‌గౌడ్ దోమలో, బిజెపి అద్యక్షులు పి.అనంతయ్య మోత్కూర్‌లో తమ ఓటు వేశారు.

సిద్దిపేట జిల్లాలో పోలింగ్ ప్రశాంతం

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా సోమవారం సిద్దిపేట జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జిల్లాలో 77.80 శాతం పోలింగ్ నమోదైంది. వేసవి కాలం దృష్ట్యా ఓటర్లు ఉదయం పూటనే పెద్ద ఎత్తున తరలివచ్చి ఓటు హక్కును వినియోగిం చుకు న్నారు. వివిధ గ్రామాల్లో ఓటు హక్కు వినియోగిం చుకునేందుకు ఓటర్లు బారులు తీరారు. మధ్యాహ్నం సమయంలో పోలింగ్ మందకోడిగా సాగింది. జిల్లా లో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు 63.66 శాతం పోలింగ్ నమోదైంది. సిద్దిపేటలో 58.63 దుబ్బాకలో 67.17, గజ్వేల్‌లో 65.13, హుహుస్నాబాద్‌లో 63.98 శాతం నమో దైంది. యువకు లు, మహిళలు, పురుషులు, వృద్దులు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా లో 74.41 శాతం పోలింగ్ నమోదైంది. జిల్లాలో సాయంత్రం 6 గంటలవరకు 77.80శా తం పోలింగ్ నమోదైంది. సిద్దిపేటలో 73.15 దుబ్బాకలో 81.72, గజ్వేల్‌లో 79.70, హుహుస్నాబాద్‌లో 76.93 శాతం నమోదైంది.

కాగా మాజీ మంత్రి హరీష్‌రావు నియోజకవర్గం లోని వివిధ గ్రామాల్లో పర్యటించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి సంఘటనలు తలెత్తకుండా పెద్దఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈ సారి ఆదునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అధికారులు వినియోగించారు. కలెక్టర్, ఎన్నికల అధికారి మిక్కిలినేని మను చౌదరి జిల్లాలోని వివిధ మండలాల్లో పర్యటించి పోలింగ్ తీరును పరిశీలిం చారు. అలాగే సీపీ డా॥అనురాధ జిల్లాలోని వివిధ మండలాలలో పర్యటించి పోలింగ్ జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న అర్చరీ క్రీడాకారిణి

మెదక్ మున్సిపాలిటీ, మే13 ప్రభాతవార్త:

పార్లమెంట్ ఎన్నికల్లో ఆల్ ఇండియా యూని వర్సిటీ, నేషనల్ అర్చరీ క్రీడాకారిణి అనన్య ఇరుగు తొలిసారిగా తన ఓటు హక్కును విని యోగించుకున్నారు. పార్లమెంట్ పోలింగ్ డే సంద ర్భంగా సోమవారం మెదక్ పట్టణంలోని పెద్దబజార్ 160వ పోలింగ్ కేంద్రంలో రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ ఆనందం మనుమరాలు, ఆల్ ఇండియా యూనివర్సిటీ, నేషనల్ అర్చరీ క్రీడాకా రిణి అనన్య ఇరుగు తొలిసారి ఓటువేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ ప్రజా స్వామ్య భారతదేశంలో మొదటి సారిగా ఓటు వేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేశ ప్రజలకు ఉత్తమ పరిపాలన అందించే నాయ కులకు ఓటు వేయాలన్నారు. ఓటు హక్కు వజ్రాయ యుధం లాంటిదని, చాలా విలువైందన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేసి ప్రజాస్వా మ్యాన్ని కా పాడాలని సూచించారు. ముఖ్యంగా యువత చేతిలో దేశ భవిష్యతుతన ఉందన్నారు.

సమస్యాత్మక గ్రామాల్లో ప్రశాంతంగా పోలింగ్

సిర్గాపూర్, మే 13, ప్రభాతవార్త: మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామంగా పోలీసులు గుర్తించిన కడ్పల్, ఖాజాపూర్ గ్రామాల్లో పార్ల మెంట్ ఎన్నికలను పురస్కరించుకుని సోమవారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ ప్రశాంతంగా పూర్తవడంతో గ్రామస్థులతో పాటు అధికారులు, పోలీసులు ఊపిరిపీల్చుకున్నారు. ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద తహ సీల్దార్ ఉమాశంకర్, సిఐ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్ఐ మహిపాల్‌రెడ్డిల పర్య వేక్షణలో పోలింగ్ కొన~సాగింది. లక్ష్మణ్‌నాయక్ తండాకు చెందిన గిరిజ నులు ఒకే మారుగా పోలింగ్ కేంద్రానికి చేరుకోవడం తో కేంద్రంవద్ద బారులు తీరారు.

బొమ్మారెడ్డిగూడెంలో మొరాయించిన ఈవీఎం

పుల్కల్, మే 13, ప్రభాతవార్త:

ఉమ్మడి పుల్కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. పుల్కల్ మండలంలో 30, చౌటకూరు మండలంలో 24 పోలింగ్ కేంద్రాలలో ప్రజలు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. బొమ్మారెడ్డిగూడెం పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ప్రారంభంలో ఈవీఎం మొరాయించడంతో అర గంట పాటు ఓటింగ్‌కు ఆలస్య మయింది. ఈవీఎంలో తలెత్తిన సమస్యను అధికారులు పరిష్కరించడంతో పోలింగ్ మొదలయింది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జహీరాబాద్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి జైపాల్ నాయక్ తన స్వగ్రామమైన బొమ్మారెడ్డిగూడెం గిరిజన తండాలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. శివంపేట్‌లోని పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, జిల్ల కలెక్టర్ వల్లూరు క్రాంతి పరిశీలించారు.

సంగారెడ్డి జిల్లాలో...

సంగారెడ్డి బ్యూరో, మే 13 ప్రభాతవార్త:

సార్వత్రిక లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా మెదక్, జహీరాబాద్ పార్లమెంట్‌ల పరిధిలో సోమవారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 6 గంటలకు ఏజెంట్ల సమక్షంలో మాక్‌పోలింగ్ నిర్వ హించిన అధికారులు 7 గంటల నుంచి పోలింగ్‌ను ప్రారంభించారు. అక్కడక్కడా ఈవీఎంలు మొరా యించడంతో కొంత ఆలస్యంగా పోలింగ్ ప్రారంభ మైంది. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, సంగా రెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతిలు పార్లమెంట్‌ల పరిధిలో ఎలాంటి సంఘటనలో చోటుచేసుకో కుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచి వెబ్ క్యాస్టింగ్‌తో పాటు స్వయంగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పోలింగ్ వివరాలను అడిగి తెలుసుకు న్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని మెదక్, నర్సాపూర్, సంగారెడ్డి, పటాన్‌చెరు, గజ్వేల్, దుబ్బాక, సిద్దిపేట ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి. మెదక్ నియోజకవర్గంలో 2,18,735, సిద్దిపేటలో 2,37,591, దుబ్బాకలో 2,00,125, గజ్వేల్‌లో 2,80,913, సంగారెడ్డిలో 2,49, 775, నర్సాపూర్‌లో 2,27,088, పటాన్‌చెరులో 4,13,983 మంది ఓటర్లు ఉండగా మొత్తం పార్లమెంట్ పరిధిలో 18,28,210 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 8,92,656, స్త్రీలు 9,25,891, ఇతరులు 209 మంది ఉన్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో 2,124 పోలింగ్‌స్టేషన్లకుగాను పీవోలు 2,336, ఏపీవోలు 2,336, వోపీవోలు 4,672, మైక్రో అబ్జర్వర్లు 166మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొన్నారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ ఉదయం 9గంటలవరకు 10.99 శాతం, 11 గంటల వరకు 28.30 శాతం, మధ్యాహ్నం 1 గంటల వరకు 46.72 శాతం, 3 గంటల వరకు 60.94, సాయంత్రం 5 గంటల వరకు 71.33 శాతం, పోలింగ్ ముగిసే వరకు ..... శాతం నమోదైంది. 2019 ఎన్నికలతో పోలిస్తే స్వల్పంగా ఓటింగ్ శాతం పెరిగింది. అదేవిధంగా జహీరాబాద్ పార్లమెంట్‌లో 2,75,562, నారా యణఖేడ్‌లో 2,37,241, ఆందోల్‌లో 2,50, 857, జుక్కల్‌లో 2,02,769, ఎల్లారెడ్డిలో 2,23,009, బాన్సువాడలో 1,96,691, కామా రెడ్డిలో 2,64,626 మంది ఓటర్లు ఉండగా మొత్తం జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో 16,40,755 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 8,01,563, మహిళలు 8,39,133, ఇతరులు 59 మంది ఉన్నారు. మొత్తం జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో 1,973 పోలింగ్ స్టేషన్లు ఉండగా పీవోలు 2,344, ఏపీవోలు 2,344, వోపీవోలు 6,487 మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో ఉదయం 7 గటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కాగా ఉయదం 9 గంటల వరకు 12.88శాతం, 11 గంటల వరకు 31.83 శాతం, మధ్యాహ్నం 1 గంటల వరకు 50.71 శాతం, 3 గంటల వరకు 63.96 శాతం, సాయంత్రం 5 గంటల వరకు 71.91 శాతం, పోలింగ్ ముగిసే సమయానికి శాతంగా నమోదైంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 69.70 శాతం నమోదు కాగా ఈ ఎన్నికల్లో స్వల్పంగా ఓటింగ్ శాతం పెరిగి శాతంగా నమోదైంది.

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు..

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మెదక్, జహీరా బాద్ పార్లమెంట్ పరిధి లలో పలువురు ప్రము ఖులు తమ ఓటు హక్కును వినియోగించుకు న్నారు. మెదక్ జిల్లాలో కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ బాలస్వామి, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మె ల్యే సునితా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థులు నీలం మధు, వెంక ట్రామిరెడ్డి, రఘునందన్‌రావు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, గూడెం మహిపాల్‌రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, కేసీఆర్, సంజీవరెడ్డి, మాణి క్‌రావు, మంత్రి దామోదర రాజనర్సింహా, మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఐఏఎస్ శరత్‌తో పాటు పలువురు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మెదక్, జహీరాబాద్ పార్లమెంట్‌ల పరిధిలో అక్కడక్కడ ఈవీఎంల మొరాయింపులు, చిన్న సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మెదక్ జిల్లా ఎస్పీ బాల స్వామి, సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్‌లు పోలింగ్ ప్రశాతంగా నిర్వహించేందుకు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిం చారు. పోలింగ్ సమయం ముగిసే వరకు క్యూలైన్‌లలో వేచి ఉన్న వారికి ఓటు వేసే అవకాశాన్ని కల్పించారు. అనంతరం పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో ఈవీఎంలను సీజ్ చేసి గట్టి బందోబస్తు మధ్య ఈవీఎంలను నర్సాపూర్‌లోని బీవీఆర్ఐటీ కళాశాలకు తరలించారు.

ఈవీఎం మోరయించడంతో కొద్దిసేపు నిలిచిపోయిన ఓటింగ్

సజావుగా సాగిన లోక్‌సభ పోలింగ్

- షాద్‌నగర్‌లో 77.42 శాతం పోలింగ్

- బందోబస్తును పర్యావేక్షించిన శంషాబాద్ డీసీపీ

షాద్‌నగర్, మే 13, (ప్రభాతవార్త) : లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా సోమవారం షాద్‌నగర్ నియోజకవర్గంలో నిర్వహించిన పోలింగ్ సజావుగా జరిగింది. ఎన్నికలు పూర్తి అయ్యే సమయానికి 77.42 శాతం పోలింగ్ అయినట్లు ఏఆర్ఓ వెంకటమాదవరావు తెలిపారు. ఉదయం 7 గంటలకే ప్రారంభమైన పోలింగ్ పీర్లగూడ, వెలిజర్ల తది తర ఒకటి రెండు ఊర్లలో ఈవీఎంలు మోరయించడంతో కొంత ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైనప్పటికి ఎక్కడ ఎలాంటి అవంచనీయ సంఘ